శ్రీరామ్ గోల్డ్ లోన్స్
బంగారంపై రుణాలు
శ్రీరామ్ సిటి
వెంటనే సంప్రదించండి: ఫోన్: 040-23434462/63
లేదా ఏదేని శ్రీరామ్ బ్రాంచీని

www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

కడప సిటీ*

పేజీలు: 14 + 16

సంపుటి: 09 సంచిక: 105
వెల: రూ.3.00

బంగారు
కొనేందుకు
శ్రీరామ్
వెంటనే సంప్రదించండి:
లేదా ఏదేని శ్రీ

Simultaneously published from Kadapa | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Ongole | Nallagonda | Nizamabad

మంగళవారం 17-04-2012

శ్రీ నందన నామసంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళపక్షం; తిథి: ద్వాదశి పూర్తి; నక్షత్రం: శతభిషం మ. 2.13 తదుపరి పూర్వాభాద్ర; వర్జ్యం: రా. 9.11 నుంచి 10.56 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.29 నుంచి 9.19 వరకు, ఉ. 11.07 నుంచి 11.57 వరకు; అమృతఘడియలు: ఉ. 6.30 నుంచి 8.13 వరకు; రాహుకాలం: మ. 3.00 నుంచి 4.30 వరకు; సూర్యోదయం: 5.58; సూర్యాస్తమయం: 6.32

# డ్రిప్ ఇరిగేషన్ కారు చౌక

- ఎకరాకు రూ.12 వేలు మాత్రమే..
- డ్రిప్‌టెక్‌తో అగ్‌శ్రీ ఒప్పందం

హైదరాబాద్ (బిజినెస్ బ్యూరో): అమెరికాకు చెందిన డ్రిప్ ఎక్విప్‌మెంట్ తయారీదారు డ్రిప్‌టెక్‌తో అగ్‌శ్రీ అగ్రికల్చరల్ సర్వీసెస్ ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో డ్రిప్‌టెక్‌కు చెందిన డ్రిప్ ఎక్విప్‌మెంట్ పరికరాల విక్రయాలకు గాను ప్రత్యేక మార్కెటింగ్ హక్కులను చేజిక్కించుకున్నట్లు అగ్‌శ్రీ ఫౌండర్ బిక్షం గుజ్జా చెప్పారు. సోమవారం నాడిక్కడ ఆయన డ్రిప్‌టెక్ సిఇఒ పీటర్ ఫ్రిక్‌మన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇతర డ్రిప్ ఇరిగేషన్ పరికరాలతో పోల్చితే డ్రిప్‌టెక్ ధర 70 శాతం తక్కువగా ఉండటంతో పాటు అన్ని రకాలైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని తయారు చేసినట్లు బిక్షం తెలిపారు. ఎకరాకు కేవలం 12,000 రూపాయలు మాత్రమే ఖర్చవుతుందని ఆయన పేర్కొన్నారు. సీజనల్ పంటలైన చెరకు, కూరగాయలు ఇతరత్రా పంటలకు ఈ ఇరిగేషన్ సిస్టమ్‌ను వినియోగించుకోవచ్చని అన్నారు. సాంప్రదాయ డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల ద్వారా నీరు భారీగా వృధా అవుతుండటంతో పాటు రైతులు భారీగా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏర్పడుతోందని, డ్రిప్‌టెక్ ద్వారా నీటి వాడకం 60 శాతం వరకు తగ్గటంతో పాటు దిగుబడి కూడా గణనీయంగా పెరుగుతుందని బిక్షం తెలిపారు. త్వరలోనే డ్రిప్‌టెక్ విక్రయాలకు సంబంధించి డీలర్‌షిప్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రిప్‌టెక్ ఇరిగేషన్ సిస్టమ్ మహారాష్ట్ర, గుజరాత్‌ల్లో ఇప్పటికే అందుబాటులో ఉందని డ్రిప్‌టెక్ సిఇఒ పీటర్ ఫ్రిక్‌మెన్ చెప్పారు. భారత్‌లో ఇప్పటి వరకు 1,500 ఎకరాలను కవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిగా డ్రిప్‌టెక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన తర్వాత ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లకు విస్తరించాలని చూస్తున్నట్లు పీటర్ తెలిపారు. భారత్‌లో కార్యకలాపాలు నానాటికి విస్తృతమవుతుండటంతో మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు.

## అగ్‌శ్రీలో విక్రమ్ ఆకుల పెట్టుబడులు

సూక్ష్మరుణ వ్యాపారంలో పేరు గడించిన విక్రమ్ ఆకుల అగ్‌శ్రీలో పెట్టుబడులు పెట్టారు. 2010లో ఏర్పాటు చేసిన అగ్‌శ్రీలో డైరెక్టర్‌గా చేరిన విక్రమ్ ఎంత మేరకు పెట్టుబడులు పెట్టారనేది మాత్రం బిక్షం గుజ్జా వెల్లడించలేదు. అయితే విక్రమ్‌కు ఉన్న అనుభవం తమ కంపెనీకి ఎంతగానో లాభిస్తుందని ఆయన తెలిపారు. గతంలో ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తగా పనిచేసిన బిక్షం సస్టేనబుల్ సుగర్‌కేన్ ఇనిషియేటివ్ (ఎస్ఎస్ఐ), సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్ (ఎస్ఆర్ఐ) వంటి విధానాలను అభివృద్ధి పరిచారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిక్షం గుజ్జా, పీటర్ ఫ్రిక్‌మెన్